



ప్రజాజ్యోతి
ఖమ్మం
శనివారం 16-3-2024 పేజీలు : 6

## బాల్య వివాహాల నిర్మూలనకు పటిష్టమైన

# చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం ప్రతినిధి మార్చి 15 ప్రజాజ్యోతి**

బాల్య వివాహల నిర్మూలనకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మహిళా,శిశు, వికలాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో బాల్య వివాహాల నిర్మూలన, బాలల సంక్షేమ సమితి,జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంరక్షణలో ఉన్న శిశువుల వివరాలు,పిల్లల దత్తతపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల సంక్షేమ సమితి,బాలల పరిరక్షణగా విభాగం,చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సభ్యులకు సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా బాలల సంక్షేమ సమితి యందు హాజరైనటువంటి పిల్లలు ఎంతమంది బాల్యవివాహాల గురించి,ఎంతమంది అటువంటి కేసులు మన దృష్టికి రాగానే ఫైల్ చేసిన ఎఫ్ఐఆర్లు ఎన్ని ఎటువంటి చర్యలు తీసుకున్నారు? అటువంటి పిల్లలు గురించి అడిగి తెలుసుకున్నారు. బాల్యవివాహాలు ఎక్కువగా వస్తున్నటువంటి మండలాల మీద దృష్టి పెట్టాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వచ్చినటు వంటి కాల్స్ సమాచారం పూర్తి వివరాలతో నమోదు చేసుకోవాలన్నారు.

## ఖమ్మం నగరాన్ని ఆదర్శ నగరంగా

# తీర్చిదిద్దడమే లక్ష్యం

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి మార్చి 15 ప్రజా జ్యోతి**

ఖమ్మం నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి నగరంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. 49వ డివిజన్ లో రూ. 70.21 లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు రామాలయం సెంటర్ వద్ద, 57వ డివిజన్ వికలాంగుల కాలనిలో రూ. 72 లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు, 5వ డివిజన్ యూపీహెచ్ కాలనిలో రూ. 72 లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు, 2వ డివిజన్ ఎస్ఎఫ్ఎస్ స్కూల్ వద్ద రూ. 72 లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు, 8వ డివిజన్ గోపాలపురం లో రూ. 72 లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు, 27వ డివిజన్ శ్రీనివాస నగర్ లో రూ. 74 లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు, రూ. 25 కోట్ల అంచనాలతో చేపట్టే ఖమ్మం-కొదుమూరు 2 లైన్ల ఆర్ అండ్ బి రహదారిని 4 లైన్ల రహదారిగా అభివృద్ధి, పటిష్ట పరిచే పనులకు మంత్రి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం నగరాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. వికలాంగుల కాలనీ వద్ద జరిగిన సిసి రోడ్, సైడ్ కాల్వల శంఖుస్థాపన సందర్భంగా నగరపాలక సంస్థ సిబ్బందికి చెందిన సెప్టిక్ ట్యాక్ క్లినింగ్ వాహనాన్ని మంత్రి ప్రారంభించారు. ఇట్టి మెషీనరీని నగరపాలక సంస్థ కు చెందిన లిక్విడ్ వేస్ట్ పై పనిచేసే వారికి, మ్యానువల్ స్కావెంజింగ్ కాకుండా, మిషనరీతో క్లినింగ్ చేసేట్లుగా, నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్షియల్ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీపై రుణ సౌకర్యం ద్వారా అందించబడింది. ఇట్టి యూనిట్ విలువ రూ. 19.34 లక్షలు కాగా, సబ్సిడీ మొత్తం రూ. 8.50 లక్షలు, సబ్సిడీ పోనూ మిగులు మొత్తం వాయిదాలలో చెల్లించాల్సి ఉంటుంది. ఇట్టి మెషినరీ నగరపాలక సంస్థ ఎంగేజ్ చేసుకొని, వారికి ఉపాధి కల్పిస్తుంది. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణ లాల్, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు పాలేరులో మంత్రి పొంగులేటి పర్యటను విజయవంతం చేయండి

### కూసుమంచి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసరావు

**కూసుమంచి మార్చి15 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలో శనివారం పర్యటించనున్నారు. ఈ మేరకు కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9:30గంటలకు కూసుమంచి లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. ఉదయం 10గంటలకు జీళ్లచెర్వులో సీసీ రోడ్లను ప్రారంభిస్తారని తెలిపారు. ఉదయం 11గంటలకు నేలకొండపల్లి మండలం చెన్నారంలో ఆర్అండ్ బీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అక్కడే కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12గంటలకు చెర్వుమాదారంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అదేవిధంగా ఒంటిగంటకు కైకొండాయిగూడెంలో సీసీరోడ్లకు, డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు మహబూబాబాద్ లో జరిగే మహబూబాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరవుతారని తెలిపారు. కావున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో 11 కుటుంబాలకు సహాయం

**నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ శ్రీ నరాల సత్యనారాయణ**



**ఖమ్మం మార్చి 15 ప్రజాజ్యోతి :** సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో ఖమ్మం టౌన్ లో మన నేషనల్ ట్రెజరర్ శ్రీమతి రాయల సంధ్య ఆధ్వర్యంలో శుక్రవారం 11 కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కేజీలు రైస్ ప్యాకెట్లు అదేవిధంగా ఒక పెద్ద పచ్చడి డబ్బాలు , 11 కుటుంబాలకు మొత్తం ఆయన ఖర్చు పదిహేడు వేల రూపాయలు అని పేర్కొన్నారు.సఖి జాతీయ మహిళా మండలి తరపున 11 కుటుంబాలకు సహాయం చేయడం చాలా గర్వంగా భావిస్తున్నాం. సఖి జాతీయ మహిళా మండలి ఏర్పడినదే సేవా దృక్పథంతో, భవిష్యత్తు తరాలకు ఆశాజనకంగా , ప్రస్తుత తరాలకు అవసరాలు తీర్చే విధంగా సాధ్యమైనంత మేరకు సఖీ జాతీయ మహిళా మండలి నిస్వార్థంగా పనిచేస్తుందని తెలియజేస్తున్నాం అన్నారు . ఈ కార్యక్రమంలో నేషనల్ కన్వీనర్ కనగంటి నాగమణి , నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిక గౌరీ, నేషనల్ ప్రోగ్రామింగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కనక బండి విజయలక్ష్మి , రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింధు , నేషనల్ కమిటీ మెంబర్ షేక్ సోని , స్టేట్ కన్వీనర్ మందలపల్లి నాగమణి , స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజ్యలక్ష్మి , నేషనల్ కమిటీ సభ్యులు సుజాత , లక్ష్మి, రమాదేవి , స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ సాజిదా బేగం , స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉదయశ్రీ , వి.ఉమాదేవి డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ , మీడియా కన్వీనర్ పావని తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

**- సీఎం రేవంత్ రెడ్డి , మంత్రులు తుమ్మల నాగేశ్వరరావులకు ప్రత్యేక అభినందనలు**

**- ఖమ్మం ఆర్యవైశ్య సంఘ నాయకులు కొదుమూరి మధుసూదన్ రావు**

**ఖమ్మం మార్చి 15 ప్రజాజ్యోతి**

పేద , మధ్యతరగతి ఆర్యవైశ్యుల సంక్షేమాభివృద్ధి కొరకు అనేక ఏళ్లుగా పోరాటం చేస్తున్న ఆర్యవైశ్యుల సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి హామీ ఇచ్చిన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సభ్యులందరూ రుణపడి ఉంటారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు . ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం నాయకులు , కాంగ్రెస్ జిల్లా నాయకులు కొదుమూరి మధుసూదన్ రావు మాట్లాడుతూ... గత 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటు చేస్తామని మోసం చేసిందన్నారు . రాష్ట్రంలో ఎంతోమంది ఆర్య వైశ్యులు పేద , మధ్యతరగతి జీవితాలను గడుపుతున్నారని , వారి సంక్షేమ అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు . ఈ సందర్భంగా కార్పొరేషన్ ఏర్పాటుకు కృషిచేసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మరియు ఉమ్మడి ఖమ్మం కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలందరకు ప్రత్యేక ధన్యవాదాలు




తెలిపారు . అదేవిధంగా కార్పొరేషన్ విధివిధానాలు కూడా ప్రకటించి ఆర్యవైశ్యుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఖమ్మం జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షులు గంగిశెట్టి వెంకటేశం, కాంగ్రెస్ జిల్లా నాయకులు సోమ సత్యనారాయణ , జిల్లా నాయకులు వల్లాల విశ్వేశ్వరావు , దోగిపర్తి నగేష్ కుమార్, మేళ్లచెర్వు హనుమంతరావు , టిఎస్ చక్రవర్తి, కొదుమూరి ఉమేష్ , కొదుమూరి భద్రయ్య , మేళ్లచెర్వు కేశవరావు , వెచ్చ చలపతిరావు , ఆకుల శ్రీను , ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నిరు పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం

**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 15 ప్రజాజ్యోతి**



మోతాప్పూరు రఘుపతి వయస్సు (80) గోళ్ళపాడు, బింగి శ్రీనివాసరావు వయస్సు (40) పంపింగ్ వెల్ రోడ్ 33 డివిజన్ బొడ్డు సత్యనారాయణ వయస్సు (75) దానవాయి గూడెం కాలనీ కుటుంబాలకు ఆర్థిక సహాయం ఒక్కొక్క కుటుంబానికి రూ .6000 లు చొప్పున రూ.18,000 అందించిన ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం.ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన వారు ఖమ్మం నియోజకవర్గ కమిటీ , జిల్లా ఉద్యోగ విభాగం , జిల్లా విశ్రాంత ఉద్యోగ విభాగం వారు . తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము పద్మశాలి కుల బాంధవులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్ష కార్య దర్శులు పెండెం జనార్ధన్ , బండారు శ్రీనివా సరావు , విశ్రాంత ఉద్యోగ విభాగ అధ్యక్ష కార్యదర్శులు దుస్స సత్యనారాయణ , పిల్లలమర్రి కొండల రావు , ఉద్యోగ విభాగ అధ్యక్ష కార్యదర్శులు రచ్చ శ్రీనివాసరావు , మోర్రం మధు , యూత్ విభాగ అధ్యక్ష కార్యదర్శులు పులిపాటి సంపత్ కుమార్ , చందా వీరభద్రం , గుద్ద వీరభద్రం , గుద్ద శ్రీనివాస్ , కమర్తపు శ్రీధర్ , పెంటి వెంకటేశ్వర్లు , పంతంగి అశోక్, జి.వి ఆర్ , సురేష్ బాబు భాస్కర్, గుర్రం కవి తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై బ్యాంక్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం

**కూసుమంచి మార్చి15 ప్రజాజ్యోతి**

మండల కేంద్రంలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో శుక్రవారం అగ్ని ప్రమాదాలపై కూసుమంచి ఫైర్ స్టేషన్ సిబ్బంది



బ్యాంక్ ఉద్యోగస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను ఫైర్ సిబ్బంది డిఓపి తాటికాయల నాగరాజు, ఏ ఎల్ ఎఫ్ లు గుగులోతు నాగేంద్ర, మూడ్ మోహన్ రావు, బ్యాంక్ సిబ్బందికి వివరించి, డెమో చేసి చూపించారు.

## రేపు పాలేరు నియోజకవర్గంలో

# మంత్రి పొంగులేటి పర్యటన

**ఖమ్మం మార్చి 15 ప్రజాజ్యోతి :**



తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలో శనివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9:30గంటలకు కూసుమంచి లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. ఉదయం 10గంటలకు జీళ్లచెర్వులో సీసీ రోడ్లను ప్రారంభిస్తారని తెలిపారు. ఉదయం 11గంటలకు నేలకొండపల్లి మండలం చెన్నారంలో ఆర్అండ్ బీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అక్కడే కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12గంటలకు చెర్వుమాదారంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అదేవిధంగా ఒంటిగంటకు కైకొండాయిగూడెంలో సీసీరోడ్లకు, డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు మహబూబాబాద్ లో జరిగే మహబూబాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరవుతారని తెలిపారు. కావున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్‌లు పంపిణీ

**చింతకాని మార్చి 15 ప్రజాజ్యోతి :**



10వ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్ లు పంపిణీ చేసిన శ్రీ సివి రామన్ జూనియర్ కళాశాల ఖమ్మం వారు చింతకాని జెడ్.పి.ఎస్.ఎస్ హై స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులకు సివి రామన్ జూనియర్ కళాశాల అధ్యాపకులు రాంబాబు , కామేశ్వరరావు లు పరీక్షా కిట్ ను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా కామర్స్ అధ్యాపకులు రాంబాబు మాట్లాడుతూ ఈనెల మార్చి18 నుంచి జరిగే పదో తరగతి ఎగ్జామ్ లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు . అదేవిధంగా జిపిఏ లో వచ్చిన 8 పాయింట్స్ కన్న ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులకు సివి రామన్ కళాశాలలో డి.ఆర్.డి.ఏ పథకం కింద ఫ్రీ సీటు పొందవచ్చు అని చెప్పారు . ఖమ్మంలోని సివి రామన్ జూనియర్ కళాశాల మంచి నాణ్యతతో కూడిన విద్యుతోపాటు క్రమశిక్షణ నేర్పించబడును అని అన్నారు . అలాగే బోటనీ కామేశ్వరరావు మాట్లాడుతూ మంచి ప్రణాళిక బద్ధమైన షెడ్యూల్స్ వేసుకొని ఒత్తిడి లేని విద్యను మరియు మధ్య తరగతి పిల్లలకు అందుబాటులో ఉండే ఫీజులు ఉంటాయని చెప్పినారు. వారితో పాటు స్కూలు హెచ్ఎం స్కూలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరి పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు



**కూసుమంచి మార్చి15 ప్రజాజ్యోతి** కూసుమంచి మండలం లోని గోపాలరావుపేట గ్రామం లోని బెల్లం మురళీకృష్ణ, బెల్లం జగదీష్ అనే రైతుల యొక్క సల్ఫైడ్ దుష్ప్రభావం అయిన వరి పొలాన్ని కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయచంద్ర మండల వ్యవసాయ అధికారిణి వాణి, కెవికె శాస్త్రవేత్తలు రవి కుమార్ , ఫణిశ్రీలతో కలిసి పరిశీలించడం జరిగింది. చౌడు మురుగు నీరు నిల్వ ఉండడం వలన సల్ఫైడ్ దుష్ప్రభావం జరుగుతుందని దీని నివారణకు నీటిని తీసి ఆరబెట్టాలని , జిప్సం ను వాడాలని, పచిరొట్ట ఎరువులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు రవీందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సెక్టార్ అధికారులకు, సెక్టార్ పోలీస్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్






**ఖమ్మం ప్రతినిధి మార్చి 15 ప్రజాజ్యోతి**

సెక్టార్ అధికారులు తమ విధులు, బాధ్యతల పట్ల పూర్తి అవగాహన కలిగివుండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులకు ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘ నియమ, నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు. సెక్టార్ అధికారుల విధులు మూడు అంచెలుగా వుంటాయని, పోలింగ్ కు 72 గంటల ముందు, పోలింగ్ కు ఒక రోజు ముందు, పోలింగ్ రోజున విధులు కీలకమని అన్నారు. సెక్టార్ అధికారులు వల్నరబులిటి మ్యాపింగ్ చేయాలన్నారు. వల్నరబులిటి గ్రూప్స్, ఎవరు చేస్తున్నారు గుర్తించాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు చేయాలన్నారు. గడచిన ఎన్నికల్లో 10 శాతం కంటే తక్కువ పోలింగ్, 90 శాతం కంటే ఎక్కువ పోలింగ్ జరిగి, ఒకే అభ్యర్థికి 75 శాతం కంటే ఎక్కువ ఓట్లు పోలయిన పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ ప్రక్రియ ఆగిన కేంద్రాలు, ఏఎస్ డి జాబితా అసాధారణంగా ఉన్న పోలింగ్ కేంద్రాలు ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వల్నరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లు స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఓటుహక్కు వినియోగించుకొనేలా నమ్మకం కలిగించాలన్నారు. సెక్టార్ అధికారులు గత ఎన్నికల్లో పోలింగ్ శాతం, జెండర్ రేషియో చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో కనీస మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత రెండు ఎన్నికల్లో ఎంసిసి అతిక్రమణలపై దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు, ఒక సెక్టార్ అధికారికి గరిష్టంగా 12 పోలింగ్ కేంద్రాల కేటాయింపు ఉంటుందని, సెక్టార్ అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల రూట్ మ్యాప్ పై పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. సి-విజిల్ యాప్ పై విస్తృత ప్రచారం కల్పించి, పెద్దఎత్తున యువత తో యాప్ డౌన్లోడ్ చేయించాలన్నారు. 1950 కాల్ సెంటర్ పై విస్తృత ప్రచారం చేయాలన్నారు. స్థానిక యువతతో సమావేశాలు ఏర్పాటుచేసి, వారికి అవగాహనతో పాటు చైతన్యం కల్పించాలన్నారు. ఇవిఎం ల రవాణా చాలా2జాగ్రత్తగా చేయాలన్నారు.

ఇవిఎం ల రవాణాను జిపిఎస్ ఉన్న క్లోస్డ్ వాహనంలోను, ఎస్కార్ట్ తోపాటు చేపట్టాలన్నారు. సెక్టార్ అధికారులు హ్యాండ్ బుక్ ను పూర్తిగా చదివి అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే పై అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, అప్రమత్తంగా వుంటూ, సమర్థవంతంగా నిర్వర్తించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణా ఐపీఎస్ మౌనిక, అదనపు డిసిపి జి. ప్రసాద రావు, జిల్లా స్వీప్ నోడల్ అధికారి కె. శ్రీరామ్, ఆర్డీవోలు, ఏసీపీలు, సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



**ఖమ్మం ప్రతినిధి మార్చి 15 ప్రజాజ్యోతి**

బాల్య వివాహల నిర్మూలనకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మహిళా,శిశు, వికలాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో బాల్య వివాహాల నిర్మూలన, బాలల సంక్షేమ సమితి,జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంరక్షణలో ఉన్న శిశువుల వివరాలు,పిల్లల దత్తతపై ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల సంక్షేమ సమితి,బాలల పరిరక్షణగా విభాగం,చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సభ్యులకు సమావేశం నిర్వహించారు.దీనిలో భాగంగా బాలల సంక్షేమ సమితి యందు హాజరైనటువంటి పిల్లలు ఎంతమంది బాల్యవివాహాల గురించి,ఎంతమంది అటువంటి కేసులు మన దృష్టికి రాగానే ఫైల్ చేసిన ఎఫ్ఐఆర్లు ఎన్ని ఎటువంటి చర్యలు తీసుకున్నారు? అటువంటి పిల్లలు గురించి అడిగి తెలుసుకున్నారు. బాల్యవివాహాలు ఎక్కువగా వస్తున్నటువంటి మండలాల మీద దృష్టి పెట్టాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వచ్చినటు వంటి కాల్స్ సమాచారం పూర్తి వివరాలతో నమోదు చేసుకోవాలన్నారు.ప్రతి నెల ఫాలో అప్ చేయాలన్నారు. బాల్యవివాహాలు అయినట్లు గుర్తించితే వెంటనే ఎఫ్ఐఆర్ చేయాలన్నారు.బాల్య వివాహం జరిగిందని తెలిస్తే మండల తహసీల్దారుల చేత బైండవర్ చేయించి ఒక లక్ష వరకు ప్రభుత్వానికి కట్టించే విధంగా బైండ్వరు చేయించాలన్నారు.అది బ్రేక్ చేసిన వారి మీద చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. దత్తతకి దరఖాస్తు చేసుకోవాలనుకున్న దంపతులకు అవగాహన కల్పించి వారు దరఖాస్తు చేసుకునేలా వారికి వివరాలు తెలియజేయలన్నారు . దరఖాస్తు చేసుకున్న దంపతులు నిర్వహించే గృహ అధ్యయన రిపోర్ట్ సకాలంలో నిర్వహించాలనారు.దత్తతకి వచ్చిన పిల్లల రిపోర్టు కూడా సకాలంలో నిర్వహించాలి. ఆపరేషన్ స్మైల్ అండ్ ముస్కాన్లు రెస్క్యూ అయిన పిల్లల యొక్క ప్రస్తుత స్థితి గురించి అడిగి తెలుసు కున్నారు.ఈకార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి,డి.సి. పి.ఓ. విష్ణు వందన,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు లక్ష్మయ్య, లింగయ్య,అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లై ఓవర్ బ్రిడ్జికి అనుమతి ఇవ్వాలి

### రైల్వే ఆర్ఎం కు పాతర్లపాడు వాసులు వినతి



**చింతకాని మార్చి 15 ప్రజాజ్యోతి**

చింతకాని మండలంలోని 113 రైల్వే గేట్ పై ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని రైల్వే రీజినల్ మేనేజర్ పాతర్లపాడు వాసులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు రైల్వే మూడో లైన్, అండర్ బ్రిడ్జి, సిగ్నల్ సిస్టం పరిశీలనకు పాతర్లపాడు 113 గేటు పరిశీలించారు గ్రామ ప్రజల తరఫున పరిశీలించారు తాజా మాజీ సర్పంచ్ కాంద్ర పిచ్చయ్య తాజా మాజీ ఉప సర్పంచ్ తేలుకుంట్ల శ్రీనివాస్ రావు లా ఆధ్వర్యంలో గ్రామ రైతులు ప్రజలు కలిసి పాతర్లపాడు 113 గేటు వద్ద రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి రైల్వే క్వార్టర్స్ నుండి పాతర్లపాడు ఎస్సీ కాలనీ వరకు నిర్మించాలని అంతేకాకుండా రోడ్డుకు ఎడంపక్కన డ్రైనేజీ వాల్ మంజూరు చేయాలని నాగులవంచ రైల్వే స్టేషన్ బుకింగ్ కౌంటర్ దగ్గర ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని రెండు వైపులా ప్లాట్ఫారాలు మీద ప్రయాణికులు నడిచేందుకు వంతెన నిర్మించాలని వారు కోరారు అదేవిధంగా పాతర్లపాడు నుండి త్రిబుల్ వన్ అండర్ బ్రిడ్జి వరకు రైల్వే హద్దులో కిలోమీటర్ వరకు రోడ్డు మంజూరుకు అనుమతివ్వాలని గ్రామస్తుల తరఫున ఇట్టి సమస్యలపై మెమోరాండం డిఆర్ఎమ్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది వారు ఇట్టి సమస్యలపై సానుకూలంగా స్పందించినారు ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## గురుదత్త ఫౌండేషన్ కు విద్య, వైద్య రంగాలలో ప్రజలకు సేవలు అందించాలని సూచించిన మంత్రి తుమ్మల

### గురుదత్త ఫౌండేషన్ సేవలను కొనియాడిన మంత్రి తుమ్మల

**ఖమ్మం మార్చి 15 ప్రజాజ్యోతి**



గురుదత్తా ఫౌండేషన్ సేవలు విస్తృత పరచి, విద్య, వైద్య రంగాల్లో ప్రజలకు సేవలు అందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి ఖమ్మం అర్బన్ మండలం పోలేపల్లి లోని గురుదత్తా ఫౌండేషన్ సందర్శించి, ఈత మిత్రుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల కోరిక, ఆకాంక్షల మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గురుదత్తా ఫౌండేషన్ కు రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు, అప్రోచ్ రహదారులు చేపట్టాలని అన్నారు. రహదారి వెంబడి కావాల్సిన విద్యుత్ లైన్, స్తంభాలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. నది ఒడ్డున సౌకర్యాలు కల్పించి, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పన చేయాలన్నారు. మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించాలన్నారు. రెవిన్యూ అధికారులు సర్వే చేపట్టి, హద్దులు ఫిక్స్ చేయాలన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ ప్లాన్ ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ప్రణాళిక చేయాలన్నారు. దానవాయిగూడెం చెక్ డ్యామ్ ఎత్తు పెంచాలన్నారు. ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుకు ఆలోచన చేయాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో సమగ్ర ప్రణాళిక రూపిందించాలన్నారు.ఈ సందర్భంగా మంత్రి పామాయిల్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, జిల్లా హార్టికల్చర్ అధికారి రమణ, ఇర్రిగేషన్ ఇఇ వెంకటేశ్వర రావు, జిల్లా పర్యాటక అధికారి సుమన్ చక్రవర్తి, పట్టణ ఏసీపీ తిరుపతి రెడ్డి, గురుదత్తా ఫౌండేషన్ వి. లక్ష్మయ్య, సిహెచ్. వెంకటేశ్వర రావు, శంకరయ్య, కృష్ణయ్య, ప్రభాకరరావు, ప్రసాద్, రాంరెడ్డి, గోపాల్ రావు, మల్లారెడ్డి, రాయల నాగేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాది హామీ పనులను పరిశీలించిన ఏపీఓ



ప్రజాజ్యోతి – ఏన్కూర్
మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనుల ను శుక్రవారం ఎండిఓ రమేష్ పరిశీలించారు. వీటితోపాటు నర్సరీలను కూడా పరిశీలించారు. పీకే బంజర, తిమ్మరావుపేట, సూర్య తండా, రాయమాదారం గ్రామాల్లో వీటిని పరిశీలించారు. ప్రస్తుతం పంట కాలువ పూడిక తీత పనులు, ట్రెంచ్ వర్కులు జరుగుతున్నాయి. మండల వ్యాప్తంగా 2200 మంది ఉపాది పనులకు హాజరవుతున్నారు. నర్సరీలను సమర్థవంతంగా నిర్వహించాలని, మొక్కల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాది కూలీల సంఖ్యను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ చిత్తలూరి సూరయ్య ఉపాది హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు డెంగ్యూ కేసులు నమోదు

### అధికారులు అప్రమత్తం

ప్రజాజ్యోతి – ఏన్కూర్



ఏన్కూరు మండలంలోని రామాతండా గంగుల నాచారం గ్రామంలో రెండు డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదు అవటంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు అప్రమత్తమయ్యారు. ఈ రెండు డెంగ్యూ కేసులు ఖమ్మం హాస్పిటల్ లో నమోదు అయ్యాయని డాక్టర్ రాములు తెలిపారు. దీంతో ఈ రెండు గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించారు. రామాతండాలో 62 మందిని, గంగుల నాచారంలో 92 మందిని పరీక్షించి మందులు అందజేశారు. 62 మంది నుంచి రక్తన మూనాలు తీసుకొని టీ హబ్ కు పంపించారు. దోమల నివారణ చర్యలు చేపట్టారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని, చెత్తాచెదారం లేకుండా చేయాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాములు, సిహెచ్ఓ శివరాజు, సూపర్వైజర్ జయమ్మ, దుర్గాప్రసాద్, చిన్న, కమల, అరుణ,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ టికాలు ప్రారంభం



**ముదిగొండ మార్చి 15 (ప్రజాజ్యోతి)**
మండల కేంద్రమైన ముదిగొండ పశు వైద్య కేంద్రంలో పశు వులకు గాలికుంటు నివారణ టీకాలను వైస్ఎంపీపీ మంకెన దామోదర్ శుక్రవారం లాంఛనీయంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పాడి రైతులు ఉచిత టికాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పశువైద్యాధికారులు పి అశోక్, రమేష్ బాబు,గోపాలమిత్రలు,పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# శాతవాహన ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ రైలును బోనకల్ స్టేషన్లో ఆపాలి

## రైల్వే డిఆర్ఎమ్ కు అఖిల పక్ష నాయకులు వినతి పత్రం




**బోనకల్,మార్చి15, ప్రజాజ్యోతి:** నూతనంగా ఏర్పాటు చేసిన మూడవ రైల్వే లైన్ తనిఖీల్లో భాగంగా శుక్రవారం బోనకల్ రైల్వే స్టేషన్ ను సందర్శించిన సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ భర్తేష్ కుమార్ జైను ను బోనకల్ మండల అఖిలపక్ష నాయకులు కలసి పలు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగినది. మండల కేంద్రంలో రైల్వే ఫ్లైఓవర్ నిర్మించడం వలన స్టేషన్ రావినూతల వైపు నివసిస్తున్న ప్రజలు ఖమ్మం బస్టాండ్ వైపుకు వెళ్లాలంటే సుమారు నాలుగు కిలోమీటర్లు వెళ్లవలసి వస్తుందని కావున తమకు ముష్టి గుంట పాత రైల్వే గేట్ సమీపంలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. అలాగే బోనకల్ ప్రాంతం నుండి పెనుగంచిప్రోలు లక్ష్మీ తిరుపతమ్మ దేవాలయం తిరుమలగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం వేదాద్రి,ముత్యాల దేవస్థానాలు, నెమలి కృష్ణుడి దేవాలయంలకు దూర ప్రాంతాల నుండి భక్తులు ఇక్కడి నుండి ప్రయాణం కొనసాగిస్తుంటారని, వ్యాపారస్తులు, వైద్య,విద్య నిమిత్తం హైదరాబాద్ లాంటి పట్టణాలకు వెళ్లాల్సిన వారు శాతవాహన,ఇంటర్ సిటీ లాంటి ఎక్స్ప్రెస్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తమ స్టేషన్లో శాతవాహన, ఇంటర్సిటీలను ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షుడు రావట్ల సత్యనారాయణ సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు సిపిఎం నాయకులు గుగులోతు పంతు,కాంగ్రెస్ నాయకులు కోలా వెంకటేశ్వర్లు,పర్సనబోయిన వీరభద్రం,ఆర్యవైశ్య సంఘ నాయకులు పల్లబోతుల గోపి,రంగా జనార్దన్,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# జొన్నలగడ్డ లక్ష్మీ నరసమ్మకి పోతినేని నివాళి

**బోనకల్,మార్చి 15, ప్రజాజ్యోతి:**
మండల పరిధిలోని గోవిందపురం ఎల్ గ్రామంలో ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత అత్త జొన్నలగడ్డ లక్ష్మీ నరసమ్మ(85) గురువారం రాత్రి 7 గంటల సమయంలో మృతి చెందారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. శుక్రవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావులు ఆమె భౌతికాయం పై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, లక్ష్మీపురం సహకార సంఘం అధ్యక్షులు మాదినేని వీరభద్రరావు, ఐలూ రాష్ట్ర అధ్యక్షులు ఏడునూతల శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు మాజీ సర్పంచి మాదినేని నారాయణ, మాజీ సర్పంచ్ కొమ్ము కమలమ్మ ,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు ఏడునూతల లక్ష్మణరావు, మాజీ ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, సిపిఎం గ్రామ శాఖ



కార్యదర్శి కోట కాటయ్య, కళ్యాణపు బుచ్చయ్య, సొసైటీ డైరెక్టర్ కళ్యాణపు శ్రీనివాసరావు, వార్డ్ మెంబర్ పొన్నం రాంబాబు, మాజీ ఎంపీపీ కొమ్ము శ్రీనివాసరావు, చింతకాని మండల కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే జబ్బర్, సిపిఎం సీనియర్ నాయకులు ఏసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాన్షీరాం జయంతి వేడుకలు

**ఖమ్మం టౌన్, మార్చి 15 ప్రజా జ్యోతి**
బీఎస్పీ పార్టీ వ్యవసాత్తపకులు మాన్య వార్ కాన్షిరాం జయంతి ని పూరస్కరించుకొని మహనీయుల జయంతి కరపత్రలను ఖమ్మం సంక్షేమ వసతి గృహ విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యనారాయణ. మహనీయుల జయంతులను ఈ నెల 15నుండి ఏప్రిల్ 14 వరకు రాష్ట్ర



వ్యాప్తంగా జరుపుకోవాలని బహుజనుల కి చూచించారు అంబేద్కర్ యూవజన సంఘం తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా మండల గ్రామా లలోనూ పెద్ద ఎత్తున నిర్వహించిలని తెలిపారు. రాష్ట్ర మంతటా పర్యటించి అన్ని జిల్లా మండల కేంద్ర లలో కరపత్రలను ఆవిష్కరించి రాబోయే రోజులలో పూలే అంబేద్కర్ ల జయంతులను గడప గడపకు తీసుకోని పోవాలని వారు తెలిపినారు విద్యార్థులు ఉద్యోగులు నీరంతరం పూలే అంబెద్కర్ కాన్షిరాం ల చరిత్రను ప్రచారంలో వుంచాలని అప్పుడే నూటికి తొంబై శాంతం జనాభా ఉన్న వారికీ నాయ్యం జరుగుతుంది అని దమళ్ళ తెలిపినారు ఈ కార్యక్రమం లో విద్యార్థులు పాల్గొని కరపత్రాలను ఆవిష్కరించారు.

## తల్లాడ మండలంలో యేసుక్రీస్తు శిలువ మార్గం వేడుకలు

**తల్లాడ, మార్చి 15 (ప్రజాజ్యోతి న్యూస్):**
క్రైస్తవుల తపస్సు కాలంలో శుక్రవారం తల్లడ లూర్దు మాత పుణ్య క్షేత్రం చర్చ్ నుండీ గోపలపేట లోని లుర్దు గిరి కొండ వరకు పచ్చాతప పాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో తల్లడలోని పలు గ్రామాల దీక్ష సహోదరీ సహోదరులు సిస్టర్స్ ఫాదర్స్ హాజరయ్యారు. ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో క్రీస్తు ప్రభువు శిలువ శ్రమలను ధ్యానించు కుంటు వచ్చారు లూర్దు మాత పుణ్య క్షేత్రం డైరెక్టర్ ఫాదర్ అజయ్ క్రీస్తు ప్రభువు ని ప్రేమని ఎలా పొందుకోవలో క్రీస్తు ప్రభువు శిలువ లో వ్రేలాడుతూ తన అమూల్య మైన ప్రేమని ప్రజలపై ఇలా చుపరో మనం కూడా ఒకరి పై ఒకరు జాలి ప్రేమ కరుణ కలిగి ఉండాలనీ



సూచించారు. మన శత్రువుల ను సైతం ప్రేమించాలి అని వారు తన అమూల్య మైన సందేశం ఇచ్చారు. ఈ పాద యాత్ర లో ఫాదర్స్ అజయ్, ఫ్రాన్సిస్ , మరియన్న, మనోజ్ సిస్టర్స్ , పంతుగార్లు, అన్ని గ్రామాల సంఘ పెద్దలు దీక్ష సహోదరీ సహోదరులు పాల్గొన్నారు.